‘ఆడపిల్లలకు ప్రత్యేక రక్షణ చట్టాలు’

సమావేశంలో మాట్లాడుతున్న స్పెషల్ మొబైల్ కోర్టు న్యాయమూర్తి కల్పన

మెదక్ అర్బన్, జనవరి 24: ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని స్పెషల్ మొబైల్ కోర్టు మేజిస్ట్రేట్ కల్పన అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి కల్పన మాట్లాడుతూ బాలికలను గర్భంలోనే తుంచి వేయకుండా కేంద్ర ప్రభుత్వం బేటీ బచావో బేటీ పడావో పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఆడపిల్లల కోసం రాజ్యాంగంలో ప్రత్యేక రక్షణ చట్టాలు రూపొందించారన్నారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రజీమున్నిస్సా బేగం, ప్యానల్ అడ్వకేట్లు కరుణాకర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిద్దా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టుకు వేరే భూమి కేటాయించాలి: ఎస్ఎఫ్ఐ

ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 24: వ్యవసాయ యూనివర్సిటీలో హైకోర్టు నూతన భవనాన్ని నిర్మించరాదని, తక్షణమే జీవో 55ను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఎఫ్ఐ నాయకులు రాకేష్ తదితరులతో కలిసి ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. యూనివర్సిటీలోని వంద ఎకరాల భూమిని కేటాయించడంతో జీవవైవిధ్యం దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కలా వేలాది ఎకరాలు ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లో ఉన్నాయని, వాటిని తీసుకుని హై కోర్టు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

ట్రేడ్ యూనియన్ల జిల్లా సదస్సును జయప్రదం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ట్రేడ్ యూనియన్ల నాయకులు

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 24: ఫిబ్రవరి 3న నిర్వహించనున్న జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనిన్స్ జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింలు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నందం పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో వివిధ కరులతో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 16వ తేదీన జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా గ్రామీణ బంద్‌కు అన్ని కార్మిక సంఘాలు సమ్మె చేయనున్నట్లు తెలిపారు. 3న మెదక్‌లో జిల్లా సదస్సు నిర్వహించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా అన్ని జాతీయ, ప్రాంతీయ కార్మిక సంఘాలు సమ్మెలో పాల్గొంటాయన్నారు. నాయకులు బస్వారాజు, నర్సమ్మ పాల్గొన్నారు.

ఫిబ్రవరిలో టీపీటీఎఫ్ రాష్ట్ర మహాసభలు

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 24: ఫిబ్రవరిలో టీపీటీఎఫ్ రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు మాజీ అధ్యక్షుడు కొండల్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టీవీవీపో భవన్‌లో టీపీటీఎఫ్ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు సంగయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కొండల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాల్సిన్నారు. వసతుల్లేక నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. జిల్లా మహాసభలు, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం ఫిబ్రవరి 11, 12వ తేదీల్లో ఖమ్మంలో రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తునట్లు తెలిపారు. నాయకులు యాదగిరి, శశిధర్‌రెడ్డి, రామంచంద్రరెడ్డి, రాజయ్య,భాగ్యలక్ష్మి, నజీర్, గోపాల్, విఠల్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, ఫణీంద్ర హీరాలాల్, సంగీత పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలి

గౌతాపూర్‌లో హనుమాన్ ఆలయంలో మాధవానంద సరస్వతీ స్వామి

చిలిపిచెడ్, జనవరి 24: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలని రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామీ అన్నారు. చిలిపిచెడ్ మండలంలోని గౌతాపూర్‌లో హనుమాన్ ఆలయ నిర్మాణానికి గ్రామస్తులతో స్వామీజీ చర్చించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామీని గ్రామస్తులు దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. సర్పంచ్ నదరి స్వరూపావితల్, గ్రామస్తులు మాణిక్యరెడ్డి, వెంక య్య, భూమాయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్‌పై సీడీపీవో ఆగ్రహం

అంగన్ వాడీ కేంద్రంలో పడిపోయిన టీచర్ మరం రాణి

పాపన్నపేట, జనవరి24: సెలవు కోసం తనను కాదని ఏసీడీపీవో అనుమతి తీసుకున్నదని అంగన్‌వాడీ టీచర్‌పై సీడీపీవో మంజుల ఆగ్రహం వ్యక్తం చేసింది. పాపన్నపేటలోని మూడో అంగన్‌వాడీ కేంద్రంలో మరం శివరాణి 20 ఏండ్ల నుంచి అంగన్‌వా డీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నది. సెలవు విషయంలో ఆగ్రహించిన సూపర్‌వైజర్ మంజుల, సీడీపీవో, సిబ్బందితో కలిసి తనిఖీకి వచ్చారు. కేంద్రంలో రికార్డులు, నిర్వహణ సరిగా లేదని టీచర్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు. సీడీపీవో ఆగ్రహించడంతో టీచర్ ఆందోళనకు గురైంది. ఈ విషయమై సీడీపీవోను వివరణ కోరగా అంగన్‌వాడీ టీచర్‌పై వచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీకి వెళ్లినట్లు చెప్పారు. తాను ఎవరినీ దూషించలేదని, భ యపెట్టలేదని తెలిపారు.

బాలికలు ఉన్నత స్థాయికి ఎదగాలి

రామాయపేట/చేగంట, జనవరి 24: సమాజంలో బాలికలు ఉన్నత స్థాయిలో రాణించాలని రామాయంపేట మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి, ప్రిన్సిపాల్ అనురాధ తెలిపారు. బుధవారం బాలికల దినోత్సవం సందర్భంగా కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థినులతో ఆటలపోటీలు, ఉపన్యాసం, వ్యా సరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభను చూపిన బాలికలకు బహుమతులు అందజేశారు. టీచ ర్లు సునీత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

జాతీయ బాలికల దినోత్సవాన్ని చేగుంట లోని జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా నిర్వహించినట్లు హెచ్ఎం నీరజ తెలిపారు. ఉపాధ్యాయురాలు రాధా, సరస్వతి, శ్రీవాణి, రమ, లలిత, శారద, శృతి తదితరులు ఉన్నారు.

పదికి ఏడు పేపర్లు

- ఈ ఏడాది నుంచి కొత్త విధానం
- మార్చి 18 నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 24 : ఈ ఏడాది నుంచి పదో తరగతి విద్యార్థులు ఆరు సబ్జెక్టులకు ఏడు ప్రశ్నాపత్రాలను ఏడు రోజుల్లో రాయాల్సి ఉంటుంది. రాష్ట్ర విద్యాశాఖ సైన్స్ సబ్జెక్టుకు సంబంధించిన భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పరీక్షలను ఒకేరోజు కాకుండా రెండు రోజుల్లో నిర్వహించాలని నిర్ణయించింది. భౌతికశాస్త్ర ప్రశ్నాపత్రం 50, జీవశాస్త్రం 50 మార్కుల చొప్పున ఉంటుంది. మిగతా ఐదు సబ్జెక్టుల్లో ఒక్కో ప్రశ్నాపత్రం 100 మార్కులకు ఉంటుంది. పరీక్షలు మార్చి 18న ప్రారంభమై ఏప్రిల్ 2న ముగుస్తాయి.

విద్యార్థుల ఆకాంక్ష మేరకే..

గతంలో సైన్స్ పరీక్షలు ఒకే రోజు నిర్వహిస్తుండడంతో విద్యార్థులు ఇబ్బందిపడేవారు. కొందరు అందోళనలో పరీక్షలు సరిగా రాసేవారు కారు. దీంతో రాష్ట్ర విద్యాశాఖ సైన్స్‌ను రెండు ప్రశ్నాపత్రాలను రూపొందించి, రెండు రోజులు నిర్వహించాలని నిర్ణయించింది. విద్యార్థుల ఆకాంక్ష మేరకే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

గతేడాది 6 పేపర్లే..

గతేడాది నుంచి పదో తరగతి వార్షిక పరీక్షల స్వరూపం మారింది. గతేడాది 11 పేపర్లకు బదులుగా 6 పేపర్లకే పరీక్షలు నిర్వహించారు. ఈ ఏడాది నుంచి 6 పేపర్లు బదులుగా (సైన్స్‌లో రెండు పరీక్షలు) 7 ప్రశ్నాపత్రాలతో పరీక్షలు నిర్వహించనున్నారు.

మెదక్ జిల్లాల్లో పరీక్ష రాయనున్న 9,500 మంది విద్యార్థులు..

జిల్లాలోని ప్రభుత్వ, పైవేట్ విద్యాసంస్థలకు సంబంధించి 9,500 మంది విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షలు రాయనున్నారు. మార్చి 18 నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9:30 నుంచి మ. 12.30 గంటల వరకు పరీక్ష జరుగనున్నది. సైన్స్‌కు సంబంధించిన రెండు పరీక్షలు ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు జరుగుతాయి.

మెదక్‌లో పరీక్ష రాస్తున్న విద్యార్థులు(ఫైల్)

ఏడు ప్రశ్నాపత్రాలు ఉంటాయి

పదో తరగతి పరీక్షల్లో ఆరు సబ్జెక్టులకు బదులు ఏడు ప్రశ్నాపత్రాలు ఉంటాయి. సైన్స్‌లో భౌతికశాస్త్రానికి 50, జీవశాస్త్రానికి 50 మార్కుల ప్రశ్నాపత్రాలు ఉంటాయి. దీంతో సైన్స్ పరీక్ష విద్యార్థులకు ఎంతో సులభతరంగా ఉంటుంది.

- రాధాకిషన్, జిల్లావిద్యాశాఖాధికారి

మూల్యాంకన కేంద్రం ఏర్పాటు చేయాలి

చిన్నశంకరంపేట, జనవరి 24: జిల్లా కేంద్రంలో ఇంటర్ మూల్యాంకన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని టీజీఎస్ఏ జిల్లా నాయకుడు వేణుమాధవ్ డిమాండ్ చేశారు. బుధవారం చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ ఇంటర్ పరీక్షా పత్రాల మూల్యాంకన కేంద్రాన్ని ఏర్పాటు చేయడంలో మెదక్‌పై వివక్ష చూపడం సరికాదన్నారు. ఇంటర్ నోడల్ అధికారి సత్యనారాయణకు వినతిపత్రాన్ని అందజేశారు.

ఎంపీడీవో కార్యాలయం తనిఖీ

మాట్లాడుతున్న జడ్పీసీఈవో శైలేశ్

రేగోడ్, జనవరి 24: మండల పరిషత్ కార్యాలయంతోపాటు సెంటర్‌ను జడ్పీసీఈవో శైలేశ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆధార్ సెంటర్ పనితీరు బాగుందన్నారు.ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. ఎంపీడీవో సీతారావమ్మ, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, కేశయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు చేయాలి

ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంజీవ్‌ల

నిజాంపేట,జనవరి 24: ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ జెండా విష్కరణలో అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు చేయాలని డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్ అన్నారు. బుధవారం సంజీవ్ ఎంపీడీవో జగదీశ్వర్‌చారికి వినతి పత్రం అందజేశారు.

యాదాద్రి పార్కును సందర్శించిన ఎంపీడీవో

రామాయంపేట, జనవరి 24: రామాయంపేట మున్సిపల్‌లోని కోమటిపల్లి గ్రామంలో గల యాదాద్రి పార్కును ఎంపీడీవో ఉమాదేవి బుధవారం పరిశీలించారు. పార్కులో 4500 రకాల పూలు, పండ్ల మొక్కలు నాటామని, ఆరు నెలల్లోనే పెద్దవిగా మారి అందంగా కనిపిస్తున్నాయన్నారు. మొక్కలను నిరంతర కాపాడే బాధ్యత మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ చిలుక కృష్ణ తీసుకున్నారన్నారు.

కేంద్ర పథకాలపై అవగాహన ఉండాలి

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 24: వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా మెదక్ మున్సిపాలిటీలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, నమో డ్రోన్ యోజన, కిసాన్ క్రెడిట్ కార్డ్, సాయిల్ హెల్త్ కార్డు, ప్రధాని ఫసల్ బీమా, కేంద్ర ప్రభు త్వం ఎరువులపై ఇస్తున్న సబ్సిడీ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో బాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ అనిల, వైద్యులు రాఘువరన్, జిల్లా మెప్మా అధికారిణి సునీత, ఆశ వర్కర్లు, బీజేపీ నాయకులు నల్లాల విజయ్, ప్రసాద్, ఎమ్ఎల్ఎన్ రెడ్డి, లోకేశ్, నాగరాజు, సంగీత తదితరులు పాల్గొన్నారు.

‘గణతంత్ర’కు కట్టుదిట్ట భద్రత

- పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి
- ఎస్పీ డాక్టర్ బాలస్వామి

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ డాక్టర్ బాలస్వామి

మెదక్ అర్బన్, జనవరి 24: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లాలోని జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించినట్లు ఎస్పీ డాక్టర్ బాలస్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని బస్‌స్టాండ్‌లు, ప్రభుత్వ దవాఖానలు, రైల్వేస్టేషన్, గవర్నమెంట్ కార్యాలయాలు, సినిమా థియేటర్లలో తనిఖీలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీలతో సంఘవిద్రోహశక్తుల విధ్వంస కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలు లేకుండా గణతంత్ర వేడుకలు జరుపుకోవాలన్నారు.

త్వరగా పరిష్కరించాలి

పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని ఎస్పీ బాలస్వామి అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు నమోదైన గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసుల్లో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏ ఏ అంశాలు క్రోడీకరించాలని తెలిపారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్‌తో పని చేసి జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. కేసు నమోదు నుంచి చార్జీషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధించి ఫైనల్ చేయాలన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జీషీట్ దాఖలు చేయాలన్నారు. ఉమెన్ వ్యతిరేక క్రైమ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జీషీట్ దాఖలు చేయాలన్నారు. ఎన్‌బీడబ్ల్యూ అమలు, పెండింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మెదక్ రైల్వే స్టేషన్‌లో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

సమయానికి అల్పాహారం అందించాలి

విద్యార్థులతో ముచ్చటిస్తున్న విద్యాధికారి రాధాకిషన్

రామాయంపేట, జనవరి 24: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అల్పాహారాన్ని ఉదయం 7.30 గంటల వరకు అందించాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామని డీఈవో రాధాకిషన్ అన్నారు. బుధవారం రామాయంపేట బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ఉదయం 7.30 వరకే విద్యార్థులకు అల్పాహారం పెట్టడంతో డీఈవో సం తృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మం చి బోధన అందించి వారిని ఉన్నత స్థితిలోకి తీసుకురావాలన్నారు. పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా బోధన చేయాలన్నారు. పదోతరగతిలో బాలురు 5079, బాలికలు 5221 మొత్తం 10300 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. జిల్లాలో 68 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు మార్చి 18 నుంచి 26వ తేదీ వరకు జరుగుతాయన్నారు. అనంతరం హాస్టల్ వార్డెన్ మాట్లాడుతూ మెను ప్రకారం విద్యార్థులకు భోజనం, టిఫిన్ పెట్టాలన్నారు. పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం. జయనిర్మల, ఉపాధ్యాయులు శంషోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయం : టీఎన్జీవో

నూతన కార్యవర్గంతో జిల్లా అధ్యక్షుడు దొంతి నరేందర్

చేగంట, జనవరి 24: ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం టీఎన్జీవో నిరంతరం శ్రమిస్తుందని మెదక్ జిల్లా అధ్యక్షుడు దొంతి నరేందర్ అన్నారు. బుధవారం చేగుంటలో టీఎన్జీవో సర్వసభ్య సమావేశాన్ని మండల పరిషత్ కార్యాలయంలోని రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్ తెలిపారు. మండల అధ్యక్షుడిగా అశోక్‌రెడ్డి, కార్యదర్శిగా విజయ్‌కుమార్, సహాధ్యక్షుడిగా చంద్రశేఖర్, కోశాధికారిగా మహ్మద్‌కలీం, ఉపాధ్యక్షులుగా రానెమ్మ, భూమేశ్, రంగవ్వ, మాధవి, సంయుక్త కార్యదర్శులుగా విజయ్‌పాల్, నవీన్‌కుమార్, హరీశ్, కిరణ్మయి, శ్రుతి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ప్రవీణ్, ప్రచార కార్యదర్శిగా రామకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా లతీఫ్‌పాష, దివ్య, రజిత, నాగభూషణం, దేవమ్మ ఎన్నికైయ్యారు.

మొగిపురుగు నివారణలో జాగ్రత్తలు పాటించాలి

చిలిపిచెడ్, జనవరి 24: రైతులు పొలాల్లో మొగిపురుగు (కాండం తొలుచు) నివారణకు జాగ్రత్తలు పాటిస్తే వరి పైరును కాపాడుకోవచ్చు మండల వ్యవసాధికారి బాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అంతారం గ్రామంలో సాగు చేసిన వరి పొలాన్ని పరిశీలించారు. అనంతరం బాల్‌రెడ్డి మాట్లాడుతూ వరి పొలాలు మొగిపురుగు బారిన పడి ఎండినట్లుగా, చచ్చిపోయినట్లుగా కనిపిస్తున్నాయన్నారు. రైతులు పొలాలకు గుళికలు చల్లుకున్నట్లయితే మొగిపురుగును నివారిచవచ్చన్నారు. ఏఈవోలు రమ్య, భూపాల్ ఉన్నారు.

సెక్రెటరీస్ ఫెడరేషన్ అధ్యక్షుడికి సన్మానం

సంతోష్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ మాసుల శ్రీనివాస్

చేగంట, జనవరి 24: తెలంగాణ పంచాయతీ సెక్రెటరీ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కాయితీ సంతోష్‌ను ఎంపీపీ శ్రీనివాస్ బుధవారం సన్మానించి, అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఎంపీపీ కోరారు. చేగుంట సొసైటీ డైరెక్టర్ రఘురాములు,కార్యదర్శి జగదీశ్ ఉన్నారు.

ఆస్తుల జప్తునకు కలెక్టర్ ఆదేశం

మెదక్, జనవరి 24 (నమస్తే తెలంగాణ): సరైన సమయానికి కస్టమ్ మిల్డ్ రైస్ (సీఎంఆర్) డెలివరీ చెయ్యక పోవడంతో కొన్ని రైస్‌మిల్లుల యజమానుల ఆస్తులను జప్తు చేసేందుకు నోటీస్‌లు జారీ చేసినట్లు కలెక్టర్ రాజర్షి షా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో పైడి శ్రీధర్ గుప్తాకు చెందిన శ్రీపాద ఇండస్ట్రీస్, నర్సాపూర్ మండలం కాగజ్‌మద్దూర్‌లోని శ్రీ శివసాయి ఇండస్ట్రీస్, పెద్దచింతకుంటలోని శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్ తెలంగాణ రెవెన్యూ రికవరీ చట్టం 1864 (ఆర్ఆర్ యాక్ట్) కింద ఆస్తుల జప్తుకు నోటీసులు ఇచ్చారు. 2001-22, 2022-23 సంవత్సరానికి వానకాలం, యాసంగి సీజన్‌లో కస్టమ్ మిల్డ్ రైస్(సీఎంఆర్) డెలివరీకి సంబంధించిన రూ.47,17,36, 860 లను ఈ నెల 23వ తేదీ నాటికి గడువు ముగిసినప్పటికీ చెల్లించక పోవడంతో ఆస్తులు జప్తు నోటీసులు పంపినట్లు పేర్కొన్నారు.

తూప్రాన్‌లో దొంగల హల్‌చల్

తూప్రాన్, జనవరి 24: తూప్రాన్‌లో అర్ధ రాత్రి ఇద్దరు దొంగలు చేసిన హల్‌చల్ సీసీ కెమెరాలో రికార్డయ్యింది. తూప్రాన్‌లోని కిందివాడకట్ట (కిష్టాపూర్ రోడ్డు వైపు) దొంగలు పలు ఇండ్లలోకి చొరబడ్డారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనం తాళం పగలగొట్టగా అక్కడ ఏమీ లభించకపోవడంతో మరో ఇంట్లోకి చొరబడ్డారు. అలజడికి ఇంటి యజమాని మేల్కొనడంతో దొంగలు అక్కడ నుంచి పరారయ్యారు. దొంగలు హల్‌చల్ చేసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఎలాంటి ఫిర్యాదు అంద లేదని ఎస్సై శివానందం తెలిపారు.

మున్సిపల్ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం
అసోసియేట్ అధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్

అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ | ఉపాధ్యక్షుడు బట్టి రమేశ్

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 24: మున్సిపల్ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా మెదక్‌కు చెందిన శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా బట్టి రమేశ్ ఎన్నికయ్యారు. బుధవారం హైదరాబాద్‌లోని టీఎన్జీవో భవన్‌లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీనివాస్‌గౌడ్ కోంపల్లి మున్సిపాలిటీలో మేనేజర్‌గా, బట్టి రమేశ్ తూప్రాన్ మున్సిపాలిటీలో ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్నారు.

27న మెగా ఉద్యోగ మేళా

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 24: నిరుద్యోగుల కోసం ఈనెల 27న జిల్లా కేంద్రంలోని వైస్రాయ్ గార్డెన్‌లో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖాధికారి నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 66 పరిశ్రమల ప్రతినిధులు హాజరవుతారని పేర్కొన్నారు. మొత్తం 4వేల ఉద్యోగాలు ఉన్నాయన్నారు. 5వ తరగతి నుంచి పీజీ పూర్తి చేసిన వారు ఉద్యోగ మేళాకు హాజరుకావాలని సూచించారు. ఆసక్తి గల యువతి, యువకులు శనివారం ఉదయం 8 గంటలకు వైస్రాయ్ గార్డెన్‌లో హాజరు కావాలని సూచించారు.

పాఠశాలల్లో క్రీడాపోటీలు

రామాయంపేట, జనవరి 24: ప్రభుత్వ పాఠశాలల్లో రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. బుధవారం రామయంపేటలోని బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్ఎం. జయనిర్మల ఆటలు ప్రారంభించారు. మండలంలోని వివిధ గ్రామాలు కాట్రియాల, అక్కన్నపేట, కోనాపూర్, రాయిలాపూర్ తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో టీచర్లు ఆట లు ఆడించారు. రిపబ్లిక్ డే రోజు ప్రతిభను చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నిజాంపేట, జనవరి 24: మండలంలోని చల్మెడలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ నర్సింహారెడ్డి బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి (సీడీపీ) నిధులు మంజూరు చేయడంతో గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి, పరిసరాల శుభ్రతకు పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేశ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

స్వీయ చైతన్యమే రక్ష..

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 24: అప్రమత్తత, స్వీయ చైతన్యమే బాలికలకు రక్ష అని హోప్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు విజయ్ అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల గర్ల్స్ క్లబ్, హోప్, యూత్‌ఫర్ బెటర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ‘బాలికా భద్రత- సైబర్ భద్రత’ అనే అంశంపై అవగాహన కల్పించారు. గర్ల్ సెప్టీ క్లబ్ కన్వీనర్ అన్నపూర్ణ, యూత్ ఫర్ బెటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

శంకరయ్యకు సన్మానం

రామాయంపేట, జనవరి 24: తొనిగండ్ల శంకరయ్యను ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ రామాయంపేట యువజన సంఘం పేర్కొంది. బుధవారం యూత్ నాయకులు శంకరయ్యను ఘనంగా సత్కరించారు. నేతలు ఎనిశెట్టి అశోక్, సిద్ధిరాములు, కుమార్ తదితరులుఉన్నారు.

విద్యార్థులకు రక్త పరీక్షలు

చిన్నశంకరంపేట, జనవరి 24: 13 నుంచి 18 ఏండ్లలోపు విద్యార్